# వరంగల్ వాయిస్


www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 252 | శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


## వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి

అధికారికంగా ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్



8లో..





వివరాలు 2లో..

# అంతా.. సర్దుకుంది

### కలిసొస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

వరంగల్ ఎంపీ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా వ్యూహ రచన చేస్తోంది. బలమైన నాయకుడిగా పేరున్న కడియం శ్రీహరిని కాంగ్రెస్‌లోకి చేర్చుకొని ఆయన కూతురు డాక్టర్ కడియం కావ్యకు లోక్‌సభ టికెట్ కేటాయించింది. ఈ నేపథ్యంలో స్థానిక నేతల నుంచి కొంత అసమ్మతి ఎదురైనప్పటికి కాంగ్రెస్ అధిష్ఠానం తన రాజకీయ చతురతను ప్రదర్శించి దానిని సద్దుమణిగేలా చేసింది. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి అసంతృప్తికి చెక్ పెట్టారు. మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలంటూ ఆదేశించారు. గెలుపు బాధ్యతలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి అప్పగించడంతో అసమ్మతి నేతలు అలకలు మాని కడియం కావ్య గెలుపునకు ఒకే తాటిపైకి వచ్చారు. దీంతో వరంగల్ ఎంపీగా కడియం కావ్య గెలుపు లాంఛనమే అన్నట్లుగా పరిస్థితి పూర్తిగా మారింది. - వరంగల్ వాయిస్, ప్రత్యేక ప్రతినిధి

- వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు నేతల సహకారం
- అధిష్ఠానం ఆదేశాలతో ఎమ్మెల్యేల మద్దతు
- గెలుపు బాధ్యతలు 'రేవూరి'కి అప్పగింత
- భారీ మెజార్టీ సాధించేలా వ్యూహరచన
- విజయానికి దోహదపడనున్న గ్యారెంటీలు

**బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది**

అందుకే నా వ్యక్తిగత జీవితంపై విమర్శలు

వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



8లో

## జూన్ మాసాంతానికి బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయండి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

క్షేత్ర స్థాయిలో పరిశీలన

## బస్టాండ్‌లో ప్రమాదం



8 లో..



8లో

## గన్నేరు, చామంతి పూలతో అభిషేకం

నాలుగో రోజుకు చేరిన వసంత నవరాత్రులు

వరంగల్ వాయిస్ Evening Daily
శుక్రవారం 12, ఏప్రిల్ 2024
www.warangalvoice.net

# అంతా.. సర్దుకుంది





**కలిసొస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**

**వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు నేతల సహకారం**

**అధిష్ఠానం ఆదేశాలతో ఎమ్మెల్యేల మద్దతు**

**గెలుపు బాధ్యతలు 'రేవూరి'కి అప్పగింత**

**భారీ మెజార్టీ సాధించేలా వ్యూహరచన**

**విజయానికి దోహదపడనున్న గ్యారెంటీలు**

**వరంగల్ వాయిస్ ప్రత్యేక ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కడియం కావ్య విజయమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. తాజా రాజకీయ పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు ఆమెకు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. కావ్యను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన సమయంలో తొలుత టికెట్ కోసం ఆశించిన నేతలు, పార్టీలో కొందరు అసంతృప్తి వాదులు వ్యతిరేకించారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో గెలుపు గుర్రాలను ఎంపిక చేసిన విషయమై పార్టీ అధిష్టానం ప్రకటన చేయడంతో సద్దుమణిగారు. అధిష్టానం సూచనలు, సమావేశాలతో సంతృప్తి చెందారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహించడంతో అందరూ కలిసి వస్తున్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, డిప్యూటీ సీఎంగా, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కడియం కావ్యకు టికెట్ కేటాయించడంతో పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని బరిలోకి దించినట్లయిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. దళిత నేతగా రాష్ట్ర స్థాయి గుర్తింపున్న కడియం శ్రీహరి కూతురు కావ్యను వరంగల్ ఎంపీ స్థానంలో పోటీ పెట్టడడం వల్ల విజయావకాశాలు మెండుగా ఉన్నాయని భావిస్తున్నారు.

### గెలుపు కోసం వ్యూహరచన..

వరంగల్ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం వ్యూహరచన చేస్తోంది. బలమైన అభ్యర్థిగా భావించే ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కడియం కావ్యను బరిలోకి దింపింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగింటిని అమలు చేశామని, వీటితో ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తున్నదని పార్టీ నేతలు భావిస్తున్నారు. మిగిలిన రెండింటిని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్న సమయంలోనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చింది. దీంతో మిగిలిన వాటి అమలుకు అడ్డంకిగా మారిందని ప్రజలకు చెబున్నప్పుడు వారు అర్థం చేసుకుంటున్నారని జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఒకరు 'వరంగల్ వాయిస్'తో వివరించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలు, భూకబ్జాలు, పేదలకందని సంక్షేమ పథకాలను ఉదహరించారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ జిల్లాకు చేసేందేమీ లేదని ఆయన పేర్కొన్నారు. అందువల్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మరోమారు ఘన విజయం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### సమావేశాలతో జోష్..

కాంగ్రెస్ అధిష్టానం సూచనలకనుగుణంగా ఇప్పటికే వరంగల్ పార్లమెంట్ పరిధిలోని మండల, శాసనసభ నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలకు నేతలు శ్రీకారం చుట్టారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పరిధిలో మండల స్థాయి సమావేశాలు నిర్వహించగా ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు నియోజకవర్గ ఇంచార్జి, టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర హాజరయ్యారు. సమావేశాల్లో నాయకులు, కార్యకర్తలు వరంగల్ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. మరోవైపు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించగా విజయవంతమైంది. ఎంపీ స్థానం పరిధిలోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల ఎమ్మెల్యేలందరూ అధికార పార్టీ వారే కావడం విశేషం. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు ఆరు గ్యారెంటీల్లో చాలా వరకు అమలు చేసిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. దీంతో అభ్యర్థి కడియం కావ్య విజయం సునాయసం కాగలదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### 'ఇందిరమ్మ'పాలనకు అపూర్వ ఆదరణ..

ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ కు ఆదరణ లభిస్తోంది. తొమ్మిదిన్నరేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలకు చేసేందిమే లేదని, మాయమాటలతో కేసీఆర్ కాలం గడిపారని కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో వేలాది కోట్ల రూపాయల అవినీతి, ధరణి పోర్టల్ తో భూదందాలు.. రైతులకు జరిగిన అన్యాయం, భూ ఆక్రమణలపై ప్రజలకు వివరిస్తున్నప్పుడు ఇదంతా వాస్తవమని, హస్తం పార్టీకే మా ఓటని చెబుతున్నారు. పదేళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ పాలన వచ్చిందని సానుకూలంగా స్పందిస్తున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అమలు జరుగుతోంది. వంద రోజుల్లోనే వీటిని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన వాటిని ఎన్నికల కోడ్ ముగియగానే పూర్తి చేయనుంది. హామీల అమలు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయానికి దోహదపడనున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

### గెలుపు బాధ్యత రేవూరికి..

సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు బాధ్యత పరకాల ఎమ్మెల్యే రేవూరికి అప్పగించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. పార్టీ కార్యకర్తలు, నాయకులను ఏక తాటిపైకి తీసుకొచ్చేందుకు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కడియం కావ్య గెలుపునకు అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు, నాయకులకు ఆమె దిశానిర్దేశం చేశారు. నాయకులను, నేతలను, టికెట్ ఆశించి భంగపడ్డ నాయకులందరినీ సమన్వయం చేసి గెలుపు తీరాలను చేరేందుకు జాగ్రత్తగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోంది. ఒక్కొక్కటిగా అన్ని సర్దుకుంటుండంతో కడియం క్యాడర్ సైతం ఎన్నికల ప్రచారంలో జోష్ పెంచింది.



## బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది

**అందుకే నా వ్యక్తిగత జీవితంపై విమర్శలు**

**వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీజేపీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని అందుకే నా వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మండి పడ్డారు. హనుమకొండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఓటమి భయంతోనే బీజేపీ నేతలే నాపై చిల్లర వాక్యాలు చేస్తున్నారన్నారు. ఇక్కడే పుట్టి, ఇక్కడే చదువుకుని, ఇక్కడే ఉద్యోగం చేశానని కావ్య వెల్లడించారు. రాణిరుద్రమ, సమ్మక్క సారక్క వరసత్వంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మనువాదం ప్రోత్సాహంచే బీజేపీ వాళ్లకు కులం, మతం పేరుతో రాజకీయం చేయడం తప్ప ఏమి తెలియదని విమర్శించారు. వారు మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధి చెప్పడానికి ఏమి లేకనే నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. వర్దన్నపేటలో భూములు కబ్జా చేసి ప్రజల చేత తిరస్కరణకు గురైన అరూరి రమేష్ మళ్ళీ ఏ ముఖం పెట్టుకొని ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### తండ్రి కులమే వస్తుంది..

భారతదేశంలో మతం మారినంత మాత్రాన కులం మారదని, పిల్లలకు తండ్రి కులమే వర్తిస్తుందని 2017లో ఐదుగురు జడ్జీల ధర్మాసనం ప్రకటించిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తు చేశారు. ఇవేవీ తెలియని కొందరు మిడిమిడి జ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం అన్నారు. అరూరి రమేష్ ని సొంత తమ్ముడిగా చూసుకొని క్లాస్ వన్ కాంట్రాక్టర్ గా చేసిన అని గుర్తు చేశారు. నువ్వు చేసిన భూకబ్జాల కారణంగానే ఓడిపోయావన్న విషయాన్ని మరువరాదన్నారు. మాదిగలకు ద్రోహం చేస్తున్నది మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మార్నేని రవీందర్, నమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.











## డాక్టర్ పావుశెట్టి శ్రీధర్‌కు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రపంచ హెూమియో దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రముఖ హెూమియో ఫిజీషియన్ ఆరోగ్య దర్శని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ ను టీజీ ఫ్యాక్ట్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అండ్ కమ్యూనికేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మంగ రాజన్న మాట్లాడుతూ వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీధర్ ను సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. హెూమియోపతి వైద్య విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ఇప్పటివరకు ప్రముఖ న్యూస్ పేపర్స్ లలో ఆరోగ్య వ్యాసాలు రాశారన్నారు. అలాగే తన మ్యాగజిన్ ద్వారా కూడా హెూమియో వైద్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఇజ్జగిరి ఆగయ్య, కోశాధికారి జల్లారపు రామస్వామి, ఉపాధ్యక్షుడు కంప రమేష్, సభ్యులు శ్రీనివాస్, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, అలాగే జీవన్ లాల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి అరూరి గెలుపు యువమోర్చా బాధ్యత

### బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హంటర్ రోడ్డులోని జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పార్లమెంటు ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ హాజరై యువ మోర్చా కార్యకర్తలు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎరుకల దివాకర్, తాళ్లపల్లి శ్యామ్, ఉపాధ్యక్షులు నిఖిల్ చోప్రా, గౌతమ్, దేవరాజ్, హరీష్, వెంకటరమణ, శ్రవణ్, నాయకులు మురళి, శ్రీకాంత్, ప్రదీప్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తనీఖీల్లో రూ.1.50 లక్షల నగదు సీజ్



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలో వాహనాల తనిఖీ చేస్తుడగా రూ.1,50,000 నగదు దొరికినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. రేగొండ మండలంలోని భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారిపై ఉన్న చెక్ పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బందితో గురువారం వాహనాల తనిఖీ చేస్తుండగా భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం ఆసన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరాజు రమేష్ తన ద్విచక్ర వాహనంపై వరంగల్ వైపు వెళుతుండగా ముందు కవర్ లో రూ. 1,50,000 దొరికినట్లు ఎస్ఐ తెలిపారు. కుమ్మరాజు రమేష్ ఇట్టి డబ్బులకు సరైన పత్రాలు చూపకపోవడంతో కేసు నమోదు చేసి డబ్బులు అన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ నగదును భూపాలపల్లి రిటర్నింగ్ ఆఫీసర్ కు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ ఉన్నందున 50వేల రూపాయలకు మించి నగదును తీసుకపోవద్దని తెలిపారు. ఒకవేళ ఎక్కువ మొత్తం డబ్బులను తీసుకెళ్లినా సరైన రశీదులు ఉండాలని, లేకుంటే

# ఆధునిక యుగానికి హెూమియో వైద్యమే భేష్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హెూమియో వైద్య పితామహుడు డా. శామ్యూల్ హానిమన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 'ఓరుగల్లు హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్'ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్ మోహన్ రెడ్డి స్మారక భవనంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ ఓరుగల్లు హెూమియోపతి మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ రావు మాట్లాడుతూ ఈ విధానంలో వ్యక్తి శారీరక, మానసిక, వ్యాధి లక్షణాలను పరిగణలోకి తీసుకొని వైద్యం చేస్తారన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ నాంసాని రాంబాబు హెూమియోపతి వైద్య పితామహుడు అయిన డా. హానిమన్ గురించి మాట్లాడుతూ వారు 1755 ఎప్రిల్ 10న జర్మనీ (మెస్సిల్) లో జన్మించారని, హెూమియోపతి అంటే సారూప్య చికిత్స అని, 'సిమిలియా సిమిలిబస్ క్యూరెంటర్'అనే సిద్ధాంతమే హెూమియోపతి ప్రధాన నియమం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ మాట్లాడుతూ హెూమియోపతి వైద్యం దినదినాభివృద్ధి చెందుతుందని, ఇంకా ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. ఈ వైద్యం ప్రజల్లోకి ఇంకా వెళ్లడానికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. అలాగే తాను కూడా హెూమియో వైద్యాన్ని వాడానని, తనకున్న సమస్య నివారణ జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ సబ్ రిజిస్టర్, కవి పొట్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ హెూమియో వైద్యంపై ఇంకా రీసెర్చ్ జరగాలని, మొండి రకం వ్యాధులను నయం చేయుటలో తోడ్పడాలని కోరారు. అలాగే సీటీ సర్జన్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లక్షణాలను బట్టి సరైన ఔషధాన్ని ఎంపిక చేసి ఇచ్చినట్లయితే సత్వరమే వ్యాధిని నివారించగలిగే సామర్థ్యం హెూమియో వైద్యానికి ఉందని ఆయన తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులచే సీనియర్ హెూమియో డాక్టర్లు అయిన డాక్టర్ వీఎస్ రెడ్డి , డాక్టర్ మమత, డాక్టర్ ఎం. ఎన్. అలీ, డాక్టర్ శ్రీనివాసచారి , డాక్టర్ పరికిపండ్ల అశోక్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ పీ.వీ. కమల్ కిషోర్, డాక్టర్ కే.రేవతి, ఐఐహెచ్ పీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఓహెచ్ఎంఏ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్, ఈసీ మెంబర్స్ డాక్టర్ బి.పవన్ కుమార్, డాక్టర్ డి.మాధవ రావు, డాక్టర్ టి.గీతా లక్ష్మి, డాక్టర్ ఆర్.కీర్తి, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ శౌరి, సీనియర్ హెూమియో వైద్యులు డాక్టర్ పీవీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సన్మానించిన సింజంట కంపెనీ



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని వివిధ గ్రామాల రైతులు సింజంట వారి ప్రహార్ విత్తనాలు నాటి అధిక దిగుబడులు సాధించారు. సుమారు ఒక్కొక్క రైతు రెండు ఎకరాల నుంచి మూడు ఎకరాలు ప్రహార్ విత్తనాలు నాటి ఒక్కొక్క ఎకరానికి 40 నుంచి 50 కింటాల దిగుబడి తీశారు. అలాంటి రైతులను కంపెనీ ఏజమాన్యం గుర్తించి సుమారు 35 నుంచి 40 మంది రైతులకు కొత్త సంవత్సరంలో శాలువాలతో సత్కరించి మెమొంటో అందజేశారు. క్రోధి నామ సంవత్సరంలో రైతులందరూ ఆయురారోగ్యాలతో ఉంటూ మంచి దిగుబడులు తీయాలని కోరుకున్నారు. రైతులు మాట్లాడుతూ అధిక దిగుబడులను ఇచ్చే విత్తనాలను మా రైతులకు అందించినందుకు సింజంట కంపెనీ యాజమాన్యానికి రుణపడి ఉంటామని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సింజంట ఏరియా మేనేజరు గణపతి రెడ్డి, సేల్స్ ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ రైతులందరూ సింజంట వంగడాలు వేసి అధిక దిగుబడులు సాధించి రైతులందరూ సంతోషంగా ఉండాలని వారు కోరారు. పరాహార వెరైటీ నాటడం వలన చీడపీడలను, మైట్స్ తెగుళ్లను తట్టుకునే శక్తి ఈ వెరైటీ కి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింజంట డిస్ట్రిబ్యూటర్, అయ్యప్ప ఏజెన్సీస్ అధినేత పాత రవీందర్, రైతులు అల్లే రాజయ్య, పైడిపాల బాబురావు, బొజ్జం రామకృష్ణ, అఖిల్ రెడ్డి, మల్లయ్య, భద్రయ్య, భిక్షపతి, వేణు, మల్లేష్ కుమార్, రమేష్, తిరుపతి, రవి, వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల నిరసన

### కంపు కొడుతున్న పరకాల



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణంలో పారిశుద్ధ్య కార్మికుల నిరసనతో పట్టణంలో చెత్తను ఎత్తకపోవడం వల్ల ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి పరకాల పట్టణం కంపు వాసనతో నిండిపోయింది. పరకాల పట్టణానికి చెందిన పారిశుద్ధ కార్మికురాలిపై జరిగిన దాడికి నిరసనగా పారిశుద్ధ్య కార్మికులు పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు పరకాల పోలీసులు దాడి చేసిన వారిని అరెస్ట్ చేయలేదని పారిశుద్ధ్య కార్మికులందరూ మున్సిపాలిటీ కార్యాలయంలో ధర్నాకు దిగారు. దాడి చేసిన వారిని అరెస్టు చేసే వరకు తాము పారిశుద్ధ్య పనులకు హాజరుకాబోమని తెలిపారు. దీంతో పరకాల పట్టణమంతా కంపు వాసనతో దుర్గంధంగా మారిపోయింది. పరకాల ప్రజలందరూ ఒకరు దాడి చేస్తే పరకాల ప్రజలందరం ఈ దుర్గంధంతో శిక్ష అనుభవిస్తున్నామని పారిశుద్ధ్య కార్మికులు ఆలోచించి విధులకు హాజరుకావాలని కోరుతున్నారు. విపరీతమైన ఎండలతో ఎక్కడ చెత్త అక్కడ కుళ్లిపోయి ఇంట్లో నుంచి బయటికి రాలేని పరిస్థితిలో ఉన్నామని, చిన్న పిల్లలు ఉన్నారని కార్మికులు ఆలోచించి చెత్తను తీసివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి

### డీఎస్పీ సంపత్ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సంపత్ రావు హెచ్చరించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాక్టర్ వాహన యజమానులు, డ్రైవర్లకు రేగొండ ఎస్ఐ ఎన్ రవి కుమార్ ఆధ్వర్యంలో పాత కాకతీయ విద్యాలయం ఆవరణంలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ సంపత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ యజమానులకు,డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. వాహనాలు వలన ప్రమాదం జరిగితే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి, డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని సూచించారు. అధిక లోడ్ తో వాహనాలు నడపకూడదని తెలిపారు. మద్యం సేవించి, మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు, అతి వేగంగా నడపడం వలన వాహనాన్ని అదుపు చేసే అవకాశం తక్కువగా ఉంటుంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, అతి వేగంగా నడపరాదని తెలిపారు. ట్రాక్టర్లకు వెనుక, ముందు, పక్కలకు రేడియం స్టికర్స్ అంటించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న100కు పైగా ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లను వేయించారు. వాటిని తరచుగా శుభ్రపరచుకోవాలని సూచించారు. వాహనాలను రహదారుల పక్కన నిలపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి, రహదారుల పక్కన ఎట్టి పరిస్థితుల్లోనూ నిలుపకూడదని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి మాత్రమే వాహనాలను ఇవ్వాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనం ఇచ్చినట్లయితే యజమానిపై కేసు నమోదు అవుతుందన్నారు. వాహన ఫిట్ నెస్, సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సరైన సమయానికి క్రమబద్దీకరించుకోవాలని సూచించారు. ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనం నడపకూడదని తెలిపారు. ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, సెకండ్ ఎస్ఐ శ్రీలత, కానిస్టేబుల్ ప్రవీణ్, సిబ్బంది, దాదాపు 100 మంది ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు పాల్గొన్నారు.

# దళిత మహిళను వేధించిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో క్యాషియర్ గా పనిచేస్తున్న ఎస్సీ మాదిగ కులానికి చెందిన మహిళను అదే సెంటర్ లో సీఈఓగా పని చేస్తున్న మురళి కులం ముదిరాజు వెలికట్ట గ్రామానికి చెందిన వ్యక్తి గత కొద్దిరోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. దీంతో ఈనెల 4న తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయకుండా కాలయాపన చేయటంతో, తొర్రూరు పట్టణంలో ఉన్న దళిత సంఘాల ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ప్రజాప్రతినిధి అయిన మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దళిత మహిళ తనను లైంగికంగా వేధించాడని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చి పది రోజులు గడిచినా ఇప్పటివరకు దానిపై కఠినమైన చర్యలు తీసుకోకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీస్ వారు చేతులు దులుపుకోవడం ఏంటని ప్రశ్నించారు. పోలీసుల నిర్లక్ష్యం మూలంగానే వెలుగు మురళి బయట స్వేచ్ఛగా తిరుగుతున్నాడని వారన్నారు. ఇంత జరుగుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించక పోవడం ఇది కుల వివక్షకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో రాజ్యాంగబద్ధంగా మహిళలకు కల్పించే రక్షణ కరువైపోవడానికి కుల అహంకారమే కారణమని దళిత మహిళలకు, దళితులకు రక్షణ అనేది గాలిలో దీపంగా మారిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తుల పట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంతో, దళితులు దళిత సంఘాలు బహిరంగంగా సమావేశాలు నిర్వహించుకునే దౌర్భాగ్య పరిస్థితి ఈ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుందని వారన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి దళిత మహిళను లైంగికంగా వేధించిన వెలుగు మురళిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని సమక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణకేంద్రంలో దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నకరకంటి కొమురయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తలారి అశోక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రావిశెట్టి వెంకన్న, వడ్లకొండ వెంకట సాయిలు, సంజీవ, దొనక ఐలయ్య, ధర్మారపు నాగన్న, రాయిశెట్టి ఉపేందర్, యాకేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీకి ఎన్నికైన కేయూ ఉద్యోగులు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్స్ జాక్ పేరుతో నూతనంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసుకున్నామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీలో సమావేశం నిర్వహించుకున్నామని, ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక సంఘం ఉంటేనే తెలంగాణలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఏకాభిప్రాయం రావడంతో అన్ని విశ్వవిద్యాలయాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పై కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలనే ఏకైక డిమాండ్ తో మాత్రమే ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శిగా రాయికంటి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా నాగుల శివప్రసాద్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా సంగాల రాజమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొడవటిగంటి దయాకర్, డాక్టర్ ఎ సుదయ్యలను రాష్ట్ర కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## చివరికి ఎండుతుంది



**వరంగల్ వాయిస్, మల్హర్ :** ఎండలు దంచి కొడుతుండటంతో మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు వట్టి పోవడంతో నీరు అందక వరి పొలాలు ఎండిపోతున్నాయి. పంట చేతికి రావడానికి ఇంకో 20 రోజుల ఉన్న సమయంలో పంటకు నీరు అందక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉన్నప్పటికీ బోర్లలో నీరు లేక పోవడంతో మోటార్లు సైతం కాలిపోతున్నాయని, గత 15 ఏళ్లలో మొదటి సారి ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముళ్ల పొదల తొలగింపు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** వాహనదారులు శాయంపేట నుంచి కొత్తగట్టు సింగారం వైపు వెళ్లే రోడ్డు దారిలో ఇరువైపులా ముళ్లపొదలు ఉండి మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున వాటిని గుర్తించి శాయంపేట సీఐ,ఎస్ఐ జేసీబీ సహాయంతో ముళ్లపొదలను తొలగించారు.

## మిత్రుడి కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** పట్టణంలోని వల్లభ్ నగర్ కు చెందిన టెక్నికల్ అసిస్టెంట్ భాషిపాక నాగార్జున ఇటీవల మరణించగా అతడి స్నేహితులు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఉపాధి హామీ పథకం టీఏ నాగార్జున గుండెపోటుతో మరణించారు. కాగా అతడితో కలిసి చదువుకున్న పదో తరగతి, డిగ్రీ స్నేహితులు కలిసి మృతుడి భార్యకు రూ.35వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రవి, సదానందం, హుస్సేన్, నరేష్, బంగారి, మధుసూదన్, పురుషోత్తం, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచాలి

### సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వచ్చే నెల 13న జరగనున్న లోకసభ ఎలక్షన్లలో తమ తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను ఓటు వేసే విధంగా ప్రోత్సహించి పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు చేసి మన జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచి ఆదర్శంగా నిలవాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా హనుమకొండ సెంట్ పీటర్స్ సెంట్రల్ స్కూల్ కరస్పాండెంట్ గోపు జైపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి 30 రోజుల పాటు తాను వివిధ స్వచ్ఛంద సంస్థల కలిసి నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని, మన జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులచే తప్పక ఓటు వేయిస్తామని ప్రతిజ్ఞా పత్రం రాసి సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, సుభాషిణి , జేసస్, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిజ్ఞా పత్రాలలో లక్కీ డిప్ ద్వారా ఎంపికైన పదవ తరగతి విద్యార్థి ఏ. శ్రీచక్రధర్ కు పుస్తక బహుమతిని శ్రీనివాస్ అందించి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ బహుమతులు అందిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

## అభివృద్ధి పేరుతో ప్రకృతిపై గొడ్డలి వేటు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కొయ్యూరు నుంచి రుద్రారం ఎక్స్ రోడ్ వరకు డబుల్ రోడ్డు కోసం ప్రభుత్వం రూ.20 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. దీంతో డబుల్ రోడ్ నిర్మాణ పనుల కోసం రహదారికి కి ఇరువైపులా ఏళ్ల తరబడి ఉన్న పచ్చటి వృక్ష సంపదని అధికారులు, కాంట్రాక్టర్లు నరికివేయడం పలు విమర్శలకు తావిస్తుంది. అభివృద్ధి పేరుతో పచ్చటి వృక్ష సంపదని నాశనం చేయడం తగదని, చెట్లకు ఎటువంటి హాని లేకుండా రహదారి నిర్మాణ పనులు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో తెలంగాణ కల్లు గీత కార్మి సంఘం సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత కార్మికులందరికి సెఫ్టీ మోకులు అందించి గీత కార్మికుల మరణాల నుంచి కాపాడాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నడి కూడ మండల అధ్యక్షుడు నారగాని రమేష్ అన్నారు. సేఫ్టీ మోకులను గీత కార్మికులకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . చనిపోయిన గౌడన్న కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్, రెవెన్యూ సందర్శించారు. రైతులతో మాట్లాడి ఐకేపీ సభ్యులకు రైతులకు ఇబ్బంది కలుగకుండా సూచనలను అందజేశారు. అలాగే ఏనుగల్లు గ్రామంలోని విజయలక్ష్మి, మారుతి రైస్ మిల్లులను పరిశీలించి ప్రభుత్వానికి ఇవ్వవలసిన బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లై విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్, పర్వతగిరి తహసీల్దార్, ఏపీఎంలు ఉన్నారు.

## హత్యా యత్నం కేసులో వ్యక్తికి రిమాండ్

**వరంగల్ వాయిస్, శాయంపేట :** కాట్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రం రవి (35)కి అదే గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్ (35) రూ.1500/- రూపాయలు ఇవ్వాలి ఉంది. ఈ విషయంలో రవి ఈ నెల 8న దేవేందర్ తో గొడవ పడి డబ్బులు ఇవ్వకుంటే నిన్ను చంపుతానురా అంటూ బెదిరించాడు. ఈ క్రమంలో మళ్లీ రాత్రి దేవేందర్ కిరాణం షాప్ కు పోయింది గమనించిన రవి మిర్చిలు చీరే చాకుతో దాడి చేయగా దేవేందర్ ఎడమ చెయ్యికి గాయమైంది. దేవేందర్ పై సదరు వ్యక్తి పై దరఖాస్తు ఇవ్వడంతో కేసు నమోదు చేసిన శాయంపేట ఎస్సై శుక్రవారం ఎర్రం రవిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు.

## ఆడెపు ఓవర్సీస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు




**వరంగల్ వాయిస్, మామునూర్ :** బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలను ఆడెపు ఓవర్సీస్ సీఈవో ఆడెపు మధుసూదన్ ప్రారంభించారు. మొత్తం 12 జట్లు ఈ క్రీడల్లో పాల్గొనగా క్రికెట్ అంతిమ పోటీలో ఎస్.ఆర్ యూనివర్సిటీ విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు ఓవర్సీస్ ఉద్యోగులు అరవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీటీసీ పసునూటి కృష్ణారెడ్డి జన్మదినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గొర్రెకుంటలో కేక్ కట్ చేయించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ గ్రామాల నాయకులు అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ల్యాదల్ల సంపత్, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు జెల్ల రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ జన్ను రేణుక, మాజీ మండల అధ్యక్షురాలు బుర్ర కవిత, మొగిలిచర్ల ఉపాధ్యక్షులు పత్తిపాక తిరుపతి, యశ్వంత్ ,గొర్రెకుంట నాయకులు కట్కూరి రవి, బందెల సారంగపాణి, సిలువేరు ప్రవీణ్, పోతరాజుపల్లి నుంచి ఏకుల రాజు, జన్ను స్టాలిన్, రెడ్డిపాలెం నుంచి మచ్చ భాస్కర్, దాసరి భాస్కర్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాల పట్టివేత



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** మండలంలో పోలీసు ఉన్నత అధికారుల ఆదేశానుసారం బూర్నపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేయగా సమీపంలోని మానేరు వాగులో ఒక జేసీబీతో లారీలలో ఇసుక లోడ్ చేస్తుండగా హెడ్ కానిస్టేబుల్ టి.రమేష్, సిబ్బంది వి.మహేందర్, బి. రాజేందర్ లతో కలిసి పట్టుకున్నారు. పోలీసుల రాకను గమనించి లారీ డ్రైవర్లు పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకున్నారు. జేసీబీ డ్రైవర్ కం ఓనరు పారిపోయాడు. వెంటనే పంచుల సమక్షంలో ఆ లారీ డ్రైవర్లను విచారించగా రాచకొండ సతీష్, కత్తుల నరసింహ, రెండు లారీల ఓనర్ ఎస్ కే.ఇమ్రాన్ లుగా గుర్తించారు. మరో ముగ్గురు సుమన్, సదానందం, కటకం సాయిరాంలు తప్పించుకున్నారు. రెండులారీలను, ఇద్దరు డ్రైవర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని మొత్తం ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి విరాళం



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండలంలోని ఫాతేషాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, జనగాం శాసనసభ్యుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ చే అంబేద్కర్ విగ్రహానికి రూ. 25,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కందుకూరి ప్రభాకర్, ఎంపీటీసీ శాగా నాగరాజ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యామంకి కృష్ణ, నరేందర్ రెడ్డి, మోహన్ రావు, చంద్రా రెడ్డి, వేముల అంజయ్య, సునీల్, గద్దం మధు, జనార్ధన్, ఎలంధర్, గుజ్జుల ఏలయ్య, శాగ యాదగిరి, రామ్ నరసయ్య, గాజుల అనిల్ రాజు, సంధిపట్ల ప్రశాంత్, గద్దం అనిల్, గద్దం గణేష్, గద్దం ఆనందం, తదితరులు, పాల్గొన్నారు.

# ఈసారి ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయి

### బీజేపీ అభ్యరి అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, మడికొండ :** ప్రస్తుతం జరగబోయే ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని, ప్రజలను అప్రమత్తం చేసేందుకు యువత కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మడికొండలోని సత్యసాయి గార్డెన్ లో జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ బూత్ స్థాయి అధ్యక్షులు విజయసంకల్ప సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోక్ సభ ఎన్నికల ఇంచార్జి అభయ్ పాటిల్ రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, విజయరామారావు, ధర్మారావు, గరికపాటి మోహన్ రావు, మురళీధర్ గౌడ్, చాడ సురేష్ రెడ్డి ఆయా జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంట రవికుమార్, దశమంత రెడ్డి, నిశిధర్ రెడ్డి పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రధానిగా నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి జరిగిందన్న విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు సైనికుల పనిచేయాల్సిన అవసరం ఉందని కోరారు. ప్రత్యర్థి పార్టీలు ఓ వర్గాలను అణగదొక్కి రాజకీయ లబ్ధి పొందడానికి ఊసరవెల్లిలా పార్టీలు మారుతున్నారని విరుచుకుపడ్డారు. అరూరి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో పటిష్టంగా ఉంటేనే పార్టీ పటిష్టంగా ఉంటుంది. ప్రతి బూత్ లో పది మంది కార్యకర్తలు ఉంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుంది అంటూ కాంగ్రెస్ వాళ్ళు విష ప్రచారం చేస్తున్నారు. అది పచ్చి అబద్దం అని ప్రజలకు చెప్పాలన్నారు.

# విజయ సంకల్ప సమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కాంక్షిస్తూ శుక్రవారం మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంట్ పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి తొర్రూరు మండలం నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. స్థానిక అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా అందించేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంటు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఈసారి బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానికుడైన అరూరి రమేష్ ను గెలిపిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. కేంద్రంలో 400 వందల సీట్లతో బీజేపీ మూడోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, తెలంగాణలో విశేషమైన స్పందన వస్తుందని, ఈసారి 12సీట్లు గెలిచి చరిత్ర సృష్టించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు, వివిధ మోర్చాల బాధ్యులు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, గట్ల భరత్, సీహెచ్.విజయ్ కుమార్, వినయ్ శర్మ, ఆర్.రాజకుమార్, కాగు నవీన్, గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, సందీప్, శ్రీనివాస్, శ్రీనాథ్, ఛలపతి రాజ్, బషీర్, యాకన్న, సురేష్, శివ, తేజస్, సునిల్, శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష చాలా పవిత్రమైంది



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** హనుమాన్ దీక్ష చాలా ప్రయత్నమైందని దీక్షలో ఉన్న భక్తులు ప్రతిరోజూ ఉపవాసం ఉండడం ఎంతో అభినందనీయమని, అన్నదానం మహా పుణ్యకార్యం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ స్వప్న దంపతులు అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో కోళ్ల రవి గౌడ్ స్వప్న దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడంతో పాటు గ్రామంలోని హనుమాన్ విగ్రహాలకు చందనం వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ భక్తులు మాల వేసుకోవడంతో పాటు హనుమాన్ జయంతి వరకు దీక్షలో ఉండడం చాలా పుణ్యకార్యమని అన్నారు. ఆంజనేయస్వామి భక్తులు హనుమాన్ జయంతి రోజు వరకు దక్షణ కొనసాగించడం ఆనావాయితీ అన్నారు. ఆంజనేయస్వామికి కొంగుబంగారమైన కొండగట్టు అంజన్న స్వామి ఆరాధ్య దైవం అని వారు అన్నారు. ఈ సందర్భంగా భక్తులతో పాటు ప్రజలకు మహానదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భిక్షలో పాల్గొన్న స్వాములు కొన్నె సతీష్ కుమార్, కందుల అనిల్ కుమార్, మరాటి శ్రీశైలం, కోళ్ల సందీప్ గౌడ్, కోళ్ల సూర్య తేజ గౌడ్, నోముల మహేందర్, ద్యావరా మహేష్, పేర్ని అనిల్, అడ్డురి అనిల్, నితిన్, నాగరాజు, నాగరాజు కె, రాజు వివిధ గ్రామాల స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోవద్దు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, జనగాం శాసనసభ్యుడు ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రఘునాథపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్ర గూడెం, మండల గూడెం గ్రామాలలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారాల రమేష్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలు ఆందోళన చెందొద్దని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఎలాంటి ఆపద వచ్చిన అందరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీని వెన్నుపోటు పొడిచి తన వ్యక్తిగత స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీహరికి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కందుకూరి ప్రభాకర్, జిల్లా నాయకుడు కుర్ర కమలాకర్ గౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ శివరాత్రి రాజు, యువజన నాయకులు గూడ కిరణ్, జనగాం మండల యూత్ అధ్యక్షుడు దేవునూరి సతీష్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొల్లం శారద స్వామి, మండల బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శగా సురేశ్, ఇల్లందుల శ్రీకాంత్, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేశారు.

# మహిళను మోసం చేసిన కేసులో నిందితుడి అరెస్ట్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన మహిళను మోసం చేసిన కేసులో ఒక వ్యక్తిని శుక్రవారం హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ లో కిరణ్ కుమార్ అనే వ్యక్తి పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నానని పెండ్లి చేసుకుంటానని, ఇల్లు రిజిస్ట్రేషన్ చేయిస్తానని మాయ మాటలు చెప్పి బాధిత మహిళ నుంచి ఒక బంగారు చైన్, ఉంగరం, గోపిత్రాడు తీసుకున్నాడు. ఆ తర్వాత పెండ్లి చేసుకోకుండా తిరుగుతూ అడిగితే చంపుతానని, బెదిరించి రూ.1 లక్ష ఫోన్ పే ద్వారా తీసుకున్నాడు. మరిన్ని డబ్బుల గురించి బెదిరిస్తున్నాడని గత 5 రోజుల క్రితం సదరు మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హనుమకొండ బస్ స్టాండ్ సమీపంలో నిందితుడిని అధీనంలోకి తీసుకొని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అరెస్ట్ చేశారు. నిందితుడు మామిడి వెంకటేశ్ అలియాస్ కిరణ్ కుమార్ తండ్రి మల్లేశం, వయస్సు( 30) రాజన్న సిరిసిల్ల జిల్లా వాసిగా పోలీసులు గుర్తించారు. అతడి నుంచి 10 గ్రాముల బంగారు గోపిత్రాడు, నేరస్తుని పేరు ఉన్న నకిలీ పోలీస్ డిపార్ట్మెంట్ ఐడీ కార్డు, మరికొన్ని డిపార్ట్మెంట్ ఫొటోలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఇన్ స్పెక్టర్ సతీష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా గడపాలని పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ఆఫీసర్ రామ్ జీ ని జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఘనంగా సన్మానించారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖలో తన సర్వీస్ ను పూర్తి చేసుకుని శుక్రవారం పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ఆఫీసర్ రామ్ జీ హెచ్జీ-1188 ను జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హోంగార్డ్స్ భాస్కర్, ఆర్.ఐ (ఎంటీఓ) సోములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో భారీ చేరికలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ చేతుల మీదుగా దాదాపు 200 మంది స్వచ్ఛందంగా బీజేపీలో చేరారు. 34వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ సమక్షంలో పోచమ్మ గుడి ప్రాంతానికి చెందిన జారతి దేవక్క ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్నఅభివృద్ధిని గుర్తు చేస్తూ ఏక్ బార్ ఫిర్ సే మోదీ సర్కార్ ఈసారి తెలంగాణలో మోదీ సర్కార్ అంటూ నినదిస్తూ మళ్లీ మూడో సారి మోదీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ మాట్లాడుతూ నేను మోదీ కుటుంబ సభ్యుడినే అని ప్రతి ఒక్కరు భావిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయంలో మనవంతు కృషిచేయాలని కార్యకర్తలను కోరారు. బీజేపీలో చేరిన వారు జారుతి దేవి, మణెమ్మ, భారతమ్మ ,సంధ్య, లక్ష్మీ, ముత్యాలు, శ్రీలత, పుష్ప, శృతి, పద్మ బుజ్జమ్మ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించండి.. వామపక్ష లౌకిక శక్తులను గెలిపించండి

## సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య పిలుపు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట సీపీఎం ఆఫీసులో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎన్ రత్నమాల అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని, నిరుద్యోగులకు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతానని, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి భారతదేశంలోని పేదలందరికీ రూ.15 లక్షలు ఉచితంగా వారి బ్యాంకు అకౌంట్ లో జమ చేస్తానని, దేశంలో అవినీతి లేకుండా చూస్తానని వాగ్దానాలు ఇచ్చారని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో విదేశాలలో ఉన్న నల్లధనాన్ని వెలికి తెచ్చింది లేదు, పేద ప్రజల అకౌంట్ లో జమ చేసింది లేదని, ఇప్పటి వరకు రూ.20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన బీజేపీ ప్రభుత్వం వేలాది ఉద్యోగాలు కూడా కల్పించలేకపోయిందన్నారు. వ్యవసాయ రంగానికి చేయూతనియాల్సింది పోయి కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే దానికి సంవత్సర కాలంగా సుమారు 750 మంది రైతులు ప్రాణ త్యాగం చేసి వేలాది మంది రైతులు ఉద్యమాలు చేస్తే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రేపు జరగబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రజలను అనేక



రకాలుగా ఇబ్బందులు పాలు చేస్తూ విచ్చలవిడిగా పాలన చేస్తున్న భారతీయ జనతా పార్టీకి బుద్ధి చెప్పే విధంగా ప్రజలందరూ వామపక్ష లౌకిక శక్తులను గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య మాట్లాడుతూ కులాలు, మతాల పేరుతో రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నటువంటి బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని మనువాదుల చేతుల నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు, ముక్కెర రామస్వామి, భూక్య సమ్మయ్య, ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగులోని ఆర్.టీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో 2002- 2004 సంవత్సరంలో సీఈసీ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం ఘనంగా జరిగింది. ములుగులోని మహర్షి కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మహర్షి కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా, విద్యార్థులందరూ ఎంతో సంతోషంతో గత అనుభవాలను స్నేహితులతో, గురువులతో పంచుకున్నారు. ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా స్నేహితులతో పంచుకొని చెప్పుకున్నప్పుడే భారం తగ్గుతుందని, విలువలతో కూడిన స్నేహం చాలా ముఖ్యమని పిచ్చిరెడ్డి సూచించారు. విద్యతో పాటు సంస్కారంతో కూడిన చదువు చాలా ముఖ్యమని, సరస్వతీ దేవి ఉన్న చోటనే లక్ష్మీదేవి ఉంటుందన్నారు. విద్యార్థులందరూ ఆటపాటలతో తమ పూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు. గురువులందరినీ సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి. సుధాకర్, డీ.జాకబ్, రవి శాస్త్రి, మనోహర్, విద్యార్థులు శ్రీనివాస్, రాజు, స్వప్న, మమత, జ్యోతి, సంతోష్, భవాని, రాము లావణ్య, సంపూర్ణ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని అసుంత భవన్ లో చిలువేరు రజిత శ్రీనివాస్ ప్రథమ పుత్రిక అర్చన- కృష్ణల వివాహం జరగగా నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.


## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ, ఉల్లేపల్లి, ఎల్లంపేట, చిన్నగూడూరు పెద్ద నాగరం, కౌసల్య దేవిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ అంత రాయం ఉదయం 8:00 గంటల నుంచి 10:30గంటల వరకు ఉంటుందని మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ లోక్ నాద్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేపట్టన్నునారని పేర్కొన్నారు. సరఫరాలో అంతరాయం ఉంటుంది కాబట్టి, ఆయా గ్రామాల లోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జిట్టె వెంకటయ్య మరణం తీరని లోటు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** కామ్రేడ్ జిట్టె వెంకటయ్య అనారోగ్యంతో గురువారం మరణించారు. కమ్యూనిస్టు పార్టీలో దాదాపు 60 ఏళ్ల పాటు ఉండి పనిచేసిన కామ్రేడ్ జిట్టె వెంకటయ్య మరణించడం ఎర్ర జెండాకు తీరని లొటని, ఎర్రగుడ్డ కప్పి ఆయన భౌతిక కయానికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, ఉడుత మల్లేశం, జిట్టె వీరస్వామి, కావటి కొంరయ్య, శాగ యాదగిరి, గట్టు మల్లు నాగయ్య, సీపీఎం నాయకుడు సిలిగల రవి తదితరులు పాల్గొన్నారు.



# కార్తికేయ మూవీ .. భజే వాయువేగం

ఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంఛ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఖరారు చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.






# వార్-2 కోసం ముంబై చేరిన ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ , బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వార్ 2 . తారక్ ఈ సినిమాతో హిందీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. వార్ 2 షూట్ కోసం తారక్ ముంబైలో ల్యాండ్ కాగా.. తారక్ తన హెయిర్‌స్టైల్‌ను కవర్ చేస్తూ టోపీని పెట్టుకున్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా మరో ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వచ్చే మాస్ సాంగ్‌ను షూట్ చేయబోతున్నారట. అయాన్ ముఖర్జీ డిజైన్ చేసిన స్పెషల్ సాంగ్ త్వరలోనే షూట్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. హృతిక్, తారక్ సూపర్ స్టైలిష్ మాస్ డ్యాన్సర్లు అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వరల్డ్ క్లాస్ మెస్మరైజింగ్ సాంగ్‌ను ఎ÷-లాన్ చేశాడట.వార్ ఫస్ట్ పార్టులో హృతిక్, టైగర్ ష్రాఫ్ కాంబోలో ఇలాంటి సాంగ్ పెట్టారని తెలిసిందే. ఈ సారి వార్ 2లో రాబోయే పాట నెక్స్ లెవల్‌లో ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. యశ్ రాజ్ ఫిలింస్ స్టూడియోలో 10 రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ చిత్రంలో తన పాత్ర కోసం ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్‌తో రెండు వారాలపాటు ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడని ఇన్‌సైడ్ టాక్. వార్ 2లో తారక్ నెగెటివ్ షేడ్స్‌తో సాగే స్పై రోల్‌లో కనిపించనున్నాడని తెలుస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు వార్ 2 కావడం విశేషం.




# పుష్ప ది రూల్.. ఆడియో రైట్స్ 60కోట్లు

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ చిత్రంలో బన్నీ పుష్పరాజ్‌గా మరోసారి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ టీ సిరీస్ దక్కించుకున్నట్టు తెలిసిందే. తాజాగా ఎంత మొత్తానికి రైట్స్ దక్కించుకున్నారనే అప్‌డేట్ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భూషణ్ కుమార్ ఆడియో రైట్స్ కోసం ఏకంగా రూ.60 కోట్లు పెట్టాడని బీటౌన్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే ఇప్పటివరకు అల్లు అర్జున్ కెరీర్‌లో ఏ సినిమా అందుకోని అరుదైన ఫీట్ పుష్ప ది రూల్ ఖాతాలో చేరిపోయినట్టే. ఇక పుష్ప ది రూల్ మ్యూజిక్‌పై మూవీ లవర్స్‌లో ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ పుష్ప ఫ్రాంఛైజీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కో? అందిస్తున్నాడని తెలిసిందే. మరి ఫస్ట్ పార్టుతో అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరి సీక్వెల్‌కు ఎలాంటి సాంగ్స్ రెడీ చేశాడని తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# ఏదైనా వదిలేయడానికి సిద్ధమే

షారుక్‌ఖాన్‌తో కలిసి పని చేసే అవకాశం రావాలేగానీ ఏదైనా వదిలేయడానికి సిద్ధమంటోంది సీనియర్ నటి ప్రియమణి. గతంలో 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో.. '1 2 3 4 గెట్ ఆన్ ది డాన్స్‌ఫ్లోర్' పాటలో షారుక్‌తో ఆడిపాడిన ప్రియమణి 'జవాన్' చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో నటించింది. ఇటీవలే 'మైదాన్'తో అలరించిన ఈమె ఓ వేడుకలో మీడియాతో మాట్లాడుతూ.. షారుక్‌తో మళ్లీ కలిసి నటించాలనుందని మనసులో మాట బయట పెట్టింది. 'ఒకవేళ షారుక్ నన్ను పిలిచి 'రేపే వచ్చేయ్.. నాతో కలిసి పని చేయాలి' అని చెబితే వెంటనే వెళ్లిపోతా. నా చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ వదిలేస్తా. ఆయనతో కలిసి పని చేయడమే నాకు అన్నింటికన్నా ముఖ్యం' అంటూ ఉత్సాహంగా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కీలక పాత్రలో తెరకెక్కుతున్న 'ది ఫ్యామిలీమ్యాన్ 3' వెబ్‌సిరీస్ చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది.



# గన్నేరు, చామంతి పూలతో అభిషేకం

**నాలుగో రోజుకు చేరిన వసంత నవరాత్రులు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాల కరవీర (గులాబి రంగు గన్నేరు) పుష్పాలు, చామంతి పుష్పాలతో లక్ష పుష్పార్చన జరిపించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష భోగములతో మహా నివేదన సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ రోజు చవితి తిథికి అధిదేవత గణపతి. ఈ గణపతి అమ్మవారి నుండే ఆవిర్భవించాడు. గణపతికి ప్రియమైనది ఎరుపు రంగు. అట్లాగే ఈ రోజు శుక్రవారం శుక్రుడికి అధిదేవత ఇంద్రాణి. ఇంద్రుడు స్వర్గలోకాధిపతి, సమస్త దేవతాగణమునకు రాజు. అమ్మవారి అష్ట విభూతులలో ఇంద్రాణీ శక్తి ఇంద్రుడి రూపంలో సమస్త దేవతాగణాన్ని పరిపాలిస్తుంది. శుక్రవారం అమ్మవారిని అర్చించిన స్త్రీలకు దీర్ఘమైన సౌమంగల్యంతో పాటు స్త్రీ, పురుషులకు అధికార ప్రాప్తిని కలుగజేస్తుంది. ఇంద్రాణీ అమ్మవారికి ప్రియమైన పుష్పములు చామంతికా పుష్పములని అందువలన ఈ రోజు గులాబి రంగు గన్నేరు, చామంతికా పుష్పములతో అమ్మవారిని ఆరాధించడం జరిగిందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. నవరాత్రోత్సవాలతోపాటు శుక్రవారం కావడంతో వేలాది భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. భక్తులు లక్షపుష్పార్చన కార్యక్రమంలో గంపలకొద్ది గులాబి, చామంతి పూలు అమ్మవారికి సమర్పించడంలో పోటీపడ్డారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ శేషుభారతి చేతుల మీదుగా ప్రారంభించగా అనేక మంది స్త్రీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి

**అధికారికంగా ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా హనుమకొండ జిల్లాకు చెందిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడిగా, అధినేతతో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమారే వరంగల్ లోక్ సభ స్థానానికి సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్ సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. అయితే మొదటి నుంచి ఈ టికెట్ స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు కన్ఫామ్ అయినట్లు పెద్ద ప్రచారమే జరిగింది. ఈ మేరకు కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి పిలుపు వచ్చిందని, మరి కొద్ది సేపట్లో అధికారికంగా రాజయ్య పేరును ప్రకటిస్తారంటూ మీడియాలో వైరలైంది. అనూహ్యంగా గులాబీ బాస్ మారేపల్లి సుధీర్ కుమార్ ను వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.

# ఆరోగ్యానికి క్రీడలు దోహదం

**డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తాయని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. 44 డివిజన్ లోని కడిపికొండ కేంద్రీయ విద్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో కేపీఎల్ జిల్లా సాయి టోర్నమెంట్ ఆర్గనైజర్లు వినయ్, జీవన్, వినోద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫైనల్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. నేటి యువత కేవలం సెల్ ఫోన్ లకు, కంప్యూటర్లకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ప్రతి యువకుడు ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా టోర్నమెంట్ ఆర్గనైజ్ చేసిన యువతను జంగా అభినందించారు. ఫైనల్ ఆటలో కడిపికొండ క్రీడాకారులు విన్నర్ గా, వరంగల్ క్రీడాకారులు రన్నర్ గా నిలిచారు. ఈ మేరకు వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, రాజారపు స్వామి, నార్బెట్ట రమణ, కటుకూరు రమేష్, సట్ల సదానందం, జక్కుల సది, కిషోర్, రమేష్, యుగంధర్, కిరణ్, నవీన్, గణేష్, క్రాంతి కుమార్, వినయ్, కొలంబో పాల్గొన్నారు.

# జూన్ మాసాంతానికి బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**క్షేత్ర స్థాయిలో పరిశీలన**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నిర్దేశిత గడువులో బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాంపూర్ డంపింగ్ యార్డును ఆమె క్షేత్ర స్థాయిలో పర్యటించి అక్కడ కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూన్ మాసాంతానికి బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, 3 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 1.87లక్షల మెట్రిక్ టన్నుల చెత్త ప్రాసెసింగ్ మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ప్రతిరోజు రెండు మెట్రిక్ టన్నుల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు పూర్తి చేసిన చెత్త ప్రాసెసింగ్ సంబంధిత సమాచారాన్ని అందజేయాలని, బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ ల నుంచి చెత్తను సేకరించి డంప్ యార్డ్ కు తరలించే క్రమంలో రోడ్డు పైన చెత్త పడకుండా వాహనాల పైన కవర్లను ఏర్పాటు చేసేలా చూడాలని ముఖ్య ఆరోగ్యాధికారిని ఆమె ఆదేశించారు. అనంతరం ప్రశాంత్ నగర్ లో 15 ఎంఎల్ డి సామర్థ్యంతో నిర్వహిస్తున్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టీపీ) ని కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, ట్రీట్మెంట్ పనితీరు విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా అధికారులు కమిషనర్ కు ప్లాంట్ పనితీరును వివరిస్తూ ప్రతి రోజూ 5 ఎంఎల్ డీ మురికి నీటిని శుద్ధీకరిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ వెంట ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఎస్సీ ప్రవీణ్ చంద్ర, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, సానిటరీ సూపర్వైజర్ పసునూరి భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పూలు చల్లి నిరసన



**వరంగల్ వాయిస్, నెక్కొండ :** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో గత ప్రభుత్వ హయాంలో బీటీ రోడ్లు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంపై స్థానిక బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు పనులు ప్రారంభంకాని అలంకాని పేట,పెద్దకొర్పొల్, చిన్న కొర్పోల్, వెంకట్ తండా, కస్నా తండా గ్రామాల్లో రోడ్లపై పూలు చల్లుతూ శాంతియుత పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. పనులు ప్రారంభం అయ్యేలా కాంట్రాక్టర్లు, అధికారులపై ఒత్తిడి తీసుకు రావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్, వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, సొసైటీ వైస్ చైర్మన్ మెండే వెంకన్న, నాయకులు మాదాసు రవీ, మాజీ సర్పంచ్ పాషా, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి, ఆయా గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో ప్రమాదం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ బస్టాండ్ లో ప్రమాదం జరిగింది. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కావటి రాజక్క ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కింద పడడంతో బస్సు టైర్లు ఆమె కాళ్లపైనుంచి వెళ్లింది. దీంతో ఆరె రెండు కాళ్లు విరిగాయి. రెక్కాడితే కాని డొక్కాడని సదరు మహిళ చేపలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం. ముదిరాజు కులానికి చెందిన రాజక్క రెండు కాళ్లు విరగడంతో గమనించిన తోటి ప్రయాణికులు ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమెకు ఎలాంటి ప్రాణాపాయ స్థితి లేదని డాక్టర్లు ప్రకటించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com